ఈ వారం కథ

రెండు చావులు

మరోసారి గ్లాసులు మత్తెక్కాయి. మంచు ముక్కలు సగం మునిగి తేలుతున్నాయి. "ఏం బతుకురా వెధవ బతుకు, చావలేం బతకలేం" "నీకేంరా హాయిగా ఇంటికి పోయి పెళ్ళాంపక్కలో పడుకొంటావు. మా పనింతే" "ఉద్యోగం రాదూ, ఏడవదూ, వెధవ కాంపిటేటివ్ ఎగ్జామ్స్" "నేనీడవలేనురా బాబూ బండి, ఎండ్రిన్ తాగి చస్తా" "అందరూ కట్ట కట్టుకు చావండి, ఇక్కడ కూడా మీ యేడ్పులేనా?"

ఆ వాతావరణంలో ఇమడని అసందర్భం అతడొక్కడే. మధూర నక్షత్రంలో గుసగుసలాడుతున్నాయి అతని మాటలు.

"ఏమిట్రా ఆలోచిస్తున్నావు? చెప్పి తగలడు."

"ఏమీ లేదు" అన్నాడేగాని చెప్పి చెప్పకపోతే బుర్ర పగిలిపోయేట్లుంది. మౌనాన్ని వాళ్ళు భరించలేక పోయారు. మాట్లాడమని మరీ మరీ పట్టుబట్టారు. చెదని చెప్పడంలో వాళ్ళ నోళ్ళు కట్టుబడి పోయాయి. అతడు చెప్పిందిది.

... ...

ఏవేవో తిట్లు ఘాటుగా, చేదుగా, సగం ఇంగ్లీషులో సగం తెలుగులో, ఆఫీసరు ఎందుకు తిడుతున్నాడో కూడా తెలీదు. తప్పేమీ లేకుండా తిట్టడు కదా! తిట్టినా ఏం చేయగలడు? తిట్ల వడగళ్ళలో తల వంచుకొని నిలబడ్డాడు మౌనంగా.

"నిన్ను తీసేస్తున్నాం" అన్న పిడుగుతో ఆ వడగళ్ళు వెలిశాయి. ఆఫీసు నుంచి ఎలా బయట పడ్డాడో అతనికే తెలియదు. కాళ్ళు కదపటానికే తంటాలు పడుతున్నాడు. ఒంట్లో పట్టులేదు. జ్వరం, ఒకటే ఎండ. బస్సులూ లారీలూ పిచ్చెక్కినట్లు పరుగెడ్తున్నాయి. అంతా మొద్దుబారిపోయింది. అసలేమైందో గుర్తుకు తెచ్చుకోడానికి ప్రయత్నం చేస్తున్నాడు. మూడవ రికి వచ్చా అతనికి గుర్తుకు వచ్చింది, ఉద్యోగం ఊడిందని! షాక్ కొట్టినట్టు కుప్పకూలిపోయాడు. మీద కొచ్చే లారీకి సడన్ బ్రేక్ పడింది. లేకపోతే అది అతనికి బ్రేక్ పడేది.

"జేబులు వెతకండి అడ్రస్ దొరుకుతుందేమో"

"ఎవడో తాగుబోతు వెధవ; మనకెందుకు?"

"చావాలని లారీకి అడ్డంగా..."

నెమ్మదిగా స్పృహ వస్తోంది. కళ్ళు తెరవడానికి భయపడుతున్నాడు. ఏ దృశ్యం చూడవలసి వస్తుందో, ఏ ముఖం ఎదురౌతుందో! అయినా ఏం చూడాలి!



— రాణీ శివశంకర్

> బ్రతుకొక పండుగగా సాగడం, బ్రతుకును దినదినగండంగా లాగడం... రెండు రకాలు. అలాగే 'చావు'లోనూ రెండు రకాలు. నిత్యం చచ్చే బ్రతుకు కావాలా? ఎప్పటికీ బ్రతికే చావు కావాలా? ఎంచుకునే వాళ్ళను బట్టి వుంటుందది.


తనెక్కడున్నాడసలు? శరీరానికి మెత్తగా తగులుతున్నదేమిటి? పడిపోయింది రోడ్డు మీద కదా! నెమ్మదిగా కళ్ళు తెరిచాడు. ఎదురుగుండా ఎక్కడైనా చూశాడా? జ్ఞాపకం ఏమీ పనిచేయడం లేదు. చెవులు కరిగిస్తూ మృత్యువులోకి చొచ్చుకుపోతున్న నిశ్శబ్ద కాసారం. "మీరేం చేస్తున్నారు?" అని ప్రశ్నించగానే మళ్ళీ గుర్తుకు వచ్చింది ఉద్యోగం పోయిందని. తీవ్రమైన భయం. ముఖమంతా చల్లని చెమట పట్టి పోస్తూంటున్నాడు. "తల దెబ్బను కదపడం వాడే పారవాయి" అనుకొన్నాడు డాక్టర్. అచేతనంగా పడి వున్నాడు. అరవడు, దాహమనడు, మాటలకి అర్ధం వుండదు. అప్పు-డప్పు-డూ పురుగులు, పక్షులు, దోమలు, తేళ్ళు. అమ్మో!అమ్మో వస్తున్నా" అంటూ పిచ్చిగా అరిచి అచేతనంగా పడిపోతాడు. మళ్ళీ ఎప్పుడో మెలకువ. అవే గురిలేని మాటలు. రెండు రోజుల్లోనే శరీరమంతా ముడతలుపడి వృద్ధాప్యం ముంచుకొస్తున్నట్లున్నాడు. "క్షీణించి పోతున్నాడు. అంచెలంచెలుగా క్షీణించి శిథిలమైపోతున్నాడు. కారణం ఏమిటో అంతు పట్టటం లేదు. పేషెంట్ చెదని ఏదీ చేసేమిటో చెప్పడు, ఎలా?" దీర్ఘాలోచనలో మునిగిపోయాడు డాక్టర్. రోగికి హఠాత్తుగా మెలకువ వచ్చింది. సీలింగ్ తోరణంలా వేళ్ళాడుతున్న నక్షత్రాలని పట్టి

ళ్ళ తన గుర్తింపాడు. చాలా అందంగా వున్నాయి నక్షత్రాలు. మల్లెపూలలా అందమైనఅమ్మాయి తలలో మల్లె పూలలా, ఆమె తలలో మల్లెపూలలా మురిపెంగా కొండపై మెరుస్తున్న నక్షత్రం. అదీ అది ప్రేమ. ఎంత అందమైన ప్రేమంటే ఆమె. ఇప్పుడెలా వుందో? ఆ పురాతన భవంతి దగ్గర ఇదే చివరి సారి. "ఇక వెళ్తున్నా" కన్నీళ్ళు..,

"మంచివాడేనా?" అడిగాడు.

ఏదో అస్పష్టంగా గొణిగింది. అంతే వెళ్ళిపోయింది కొంగుతో కళ్ళు తుడుచుకుంటూ, దూరంగా మలుపు తిరిగింది. "అయ్యో ప్రేమ వెళ్ళిపోయింది" తన అశక్తతవల్ల.

"డాక్టర్...మత్తు మందు, మార్ఫిన్, గంజాయి నన్ను చంపేయండి. నక్షత్రాలున్నాయి. భూమి వుంది. కానీ అంతా ఖాళీ, మనస్సు ఖాళీ, ప్రేమ ఖాళీ, వాడు ఖాళీ ఎంత దూరమో ఆ నక్షత్రం? చెయ్యి చాపి అందుకోగలనా? భగవంతుడి దయవల్ల ఈ చెయ్యి అలా అలా సాగుతూ సాగుతూ పోతే పోతే... అప్పటికైనా అందుకోగలనా? నక్షత్రం ఊరిస్తూ మురిపిస్తోంది. ఎంత అందమైన భావన. నక్షత్రం



ఊరిస్తూ మురిపిస్తోంది. నేనో విరాగిని విప్లవాన్ని కావ లనుకొని...ఐనా నక్షత్రం హాయిగా వుండాలి. నక్షత్రమూ ఆకాశమూ హాయిగా చిరకాలం కలిసి జీవించాలి. ఈ ఆకాంక్ష అతనిలో జీవం పోస్తోంది. బతికే వున్నానన్న నమ్మకాన్ని బతికిస్తోంది. ఔను. వాళ్ళిద్దరూ కలకాలం హాయిగా కలిసి జీవించాలి. ఇప్పుడు తనకి నక్షత్రాలు దగ్గరవుతున్నాయి.

"వాళ్ళిద్దరూ హాయిగా జీవించాలి. మళ్ళీ మనసు లోనే అనుకున్నాడు బలంగా. అప్పుడతనికి ఎవరి తోనైనా మనసు విప్పి మాట్లాడాలనిపించింది. డాక్టర్ని పిలిచాడు.

"నిద్ర పట్టలేదా?" అడిగాడు డాక్టర్.

"ఆ...అది కాదు" ఏదో చెప్పాలనుకున్నాడు, బంధమైనదేదో పర్యవసానమైన దేదో అతని చేతుల్ని తన చేతుల్లోకి తీసుకున్నాడు. మాటలు అందడం లేదు. హఠాత్తుగా కన్నీళ్ళు ముంచెత్తాయి.

"విషాద స్మృతులతో క్రుంగి పోతున్నాడు. అది అతన్ని బతకనివ్వదు. వెంటనే షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి" నిర్ణయించుకున్నాడు డాక్టర్.

మెలకువ వచ్చింది. చాలా నీరసంగా వుంది. శరీర మంతా చచ్చుబడినట్లుంది. గొంతంతా స్తంభించి నట్లుంది. కిటికీ లోంచి చూశాడు. ఏవో మెరుస్తు న్నాయి. తళ తళ మిల మిలా. ఏమిటవి ఆ మెరిసేవి? జ్ఞాపకం రావటం లేదు. పరిప్పింకే పోయింది. జీవలక్షణం వచ్చిపోయింది. ఆ మధూర శిఖరంపై ఏవో ఆరబోసుకున్నాడు. అద్భుత మైనది, ప్రాణప్రదమైనది ఆ శిఖరంపై మెరిసే జ్ఞాపకం ఎప్పటికీ దొరకలేదు. ఎంతగానో గింజు కున్నాడు. ప్చ్...లాభం లేదు. అదుర్దా అందోళన ఉప్పెన. ఇంద్రియాలు క్రమేపీ అశక్తమౌతున్నాయి. రక్తం వేగం వేగంగా మళ్ళీ తిరుగుతోంది. పిలుపు బయట పడబోయేంతలో కంఠ నాళం పుటుక్కుమని తెగిపోయింది. మెదడు నరాలు చిట్లి పోయాయి.

"కొందరంతే రోజు రోజుకూ క్షీణించి భయాల్తో సందేహాల్తో దిగుల్తో వేదనల్తో కొంచెం కొంచెంగా అంచెలంచెలుగా సంవత్సరాల తరబడి చచ్చిపోతారు. వాళ్ళకి చికిత్స కూడా రోగంలా వికటిస్తుంది" పెదవి విరిచాడు డాక్టర్.

... ...

"స్టుపిడ్" అరిచాడొకడు అసహనంగా "చిరా కుగా" ఏ ఉత్సాహమూ లేని చప్పు కథ."

"అసలింతకీ కథ మొదలే కాలేదు. భయపడుతూ పారిపోతూ చచ్చు సెంటిమెంట్లతో నీరుగారి పోతూ అంచెలంచెలుగా చచ్చిపోవడం ఏ కథకూ ప్రారంభం కాదు. ముగింపు కాదు. అసలు కథే కాదు. ఇక్కడి నుంచే అసలు కథ."

... ...

అక్కడ ప్రత్యక్ష మయ్యాడు మరో మనిషిగా. గుర్తించడమే కష్టం. పూర్వపు దిగులూ సందేహం మాయమాయం. రోగ లక్షణాలేమీ లేవు. మాటల్లో బాణంలాంటి సూటిదనం, చురుకుదనం, ఎత్తుగా నిటారుగా వున్నాడు. మృత్యువు దారిపై దూకే సింహంలా వున్నాడు. దృఢమైన చేతులతో కరచాలనం చేశాడు. గాలిలో తేలివచ్చిన ఉత్తేజకరమైన దృశ్యం నన్ను బతికించిందని, అది పిలిచే దిశగా నడిచి నడిచి ఇక్కడికి చేరుకొన్నానని చెప్పాడు.

"ఈ దిక్కుమాలిన అడవులలో ఏం పని?"

"ఆయుధాలు తయారు చేయడం, మృగాలని వేటాడటం."

"ఎప్పుడే పొదల చాటు నుంచి దూకు తాయో..."

"ప్రమాదాలని ఢీకొనడం మా స్వభావం."

"ఎంత కాలం ఈ పోరాటం? ఎప్పటికవి అంత రిస్తాయి?"

"అవన్నీ ఆలోచించం. భయాల్తో సందేహాల్తో అంచెలంచెలుగా చచ్చిపోవడమంటే అసహ్యం. పోరా టమే హృదయ స్పందన."

"ఐనా నగరాలలో మృగాల్లేవా?"

"నగరాల్లోని మృగాలు కూడా అడవుల్లో అసలు రూపుతో బయట పడ్తాయి."

కంచు గంటలా మోగుతున్న ఆ కంఠ స్వరం ముందు భయాలూ సందేహాలూ వెలవెల బోతు న్నాయి. పోరాట జీవితంలోకి పోవడమే మంచిదనిపి ంచింది ఆ క్షణానికి. నిజమే ఈ క్రూర ప్రపంచంలో పోరాటమొక్కటే ప్రేమాస్పదం" లోపలి మాట అప్రయత్నంగా బయటికి వచ్చేసింది.

"నువ్వే వస్తావా?" ఆశగా కళ్ళల్లోకి చూశాడు.

తెగని ఆలోచనలూ సందేహాలూ. వెళ్ళడమా? వెళ్తే వెయ్యి కష్టాల్ని నవ్వుతూనే స్వీకరించాలి. నగరానికి తిరిగి పోతే మామూలే. బతుకు తెరువు కోసం చావా గడ్డి తినడం, అర్థమైన వెధవని హాలో అనడం, అయ్యో అనడం ఆహా, ఇహా, ఇహా ఆహా అటుగా ఇటుగా అటూయిటూ.........తెగటం లేదు. చివరి సారి అడిగి వెళ్ళిపోయాడు.

పేపర్లో వార్త "ఎన్‌కౌంటర్లో మృతి' అని.

....

"అయ్యో చచ్చిపోయాడా?" అందరూ ఒక్క సారి ఆదుర్దాగా.

ఔను. కానీ మొదటి వాడుకీ రెండో వాడుకీ ఏం సంబంధం?